**నమీబియన్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగం (జూలై 09, 2025)**

జూలై 09, 2025

జాతీయ అసెంబ్లీ స్పీకర్ గౌరవనీయులు సారా కూగొంగేల్వా ఆహ్వానం మేరకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు నమీబియా పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించారు. నమీబియా అందించిన ఈ ప్రత్యేక గౌరవం ప్రధాన మంత్రి యొక్క నమీబియా దేశ పర్యటనను మరింత అర్థవంతంగా చేసింది.

2. పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రధాన మంత్రి "ప్రజాస్వామ్య నిలయం" మరియు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం తరఫున గౌరవనీయ హౌస్ యొక్క సభ్యులకు మరియు నమీబియా యొక్క స్నేహపూర్వక ప్రజలకు అభివాదం చేశారు. రెండు దేశాల మధ్య చారిత్రక సంబంధాలను మరియు స్వేచ్ఛ కోసం వారి ఉమ్మడి పోరాటాన్ని గుర్తుచేసుకుని, నమీబియా వ్యవస్థాపక పితామహుడు డాక్టర్ సామ్ నుజోమా యొక్క స్ఫూర్తికి ప్రధాన మంత్రి నివాళి అర్పించారు. రెండు దేశాల వ్యవస్థాపక పితామహులు అనుసరించిన ప్రజాస్వామ్య విలువలు మరియు నియమాలు ఇరు దేశాల వృద్ధికి మార్గనిర్దేశం చేస్తున్నాయి అని ఆయన పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్య భావాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం మరియు నమీబియా ప్రజలు పోషించిన పాత్రను ఆయన ప్రశంసించారు.

3. నమీబియా దేశపు అత్యున్నత పౌర పురస్కారాన్ని అందించినందుకు ఆ దేశ ప్రజలకు ప్రధాన మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రత్యేక గౌరవం భారతదేశం మరియు నమీబియా ప్రజాస్వామ్యాల విజయాలకు నివాళి అని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్యం, సమానత్వం మరియు న్యాయం యొక్క రక్షకులుగా దక్షిణార్ధ గోళ దేశాల అభివృద్ధి కోసం కృషి చేయాలని మరియు ఆ దేశ ప్రజల వాణి వినిపించడమే కాక వారి ఆశలు మరియు ఆకాంక్షలు సంపూర్ణంగా సాకారం అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. భారతదేశం జి-20 అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పుడు ఆఫ్రికన్ యూనియన్‌ను శాశ్వత సభ్య దేశంగా చేయడానికి కృషి చేసినట్లుగానే ఆఫ్రికా యొక్క అభివృద్ధి కోసం భారతదేశం నిరంతరం కృషి చేస్తుంది అని ఆయన పేర్కొన్నారు. నమీబియా మరియు ఆఫ్రికా ఖండంలోని ఇతర దేశాలతో తన అభివృద్ధి అనుభవాన్ని పంచుకోవడం భారతదేశానికి లభించిన గౌరవం అని ఆయన పేర్కొన్నారు. సామర్థ్య నిర్మాణం

చేయడానికి, నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి, స్థానిక ఆవిష్కరణను ప్రోత్సహించడానికి మరియు ఆఫ్రికా ఎజెండా 2063 కు మద్దతు ఇవ్వడానికి భారతదేశం కట్టుబడి ఉంది.

4. తనకు అందించిన ఈ గౌరవానికి స్పీకర్‌కు ప్రధాన మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రెండు ప్రజాస్వామ్య దేశాలు అభివృద్ధి పథంలో సాగడానికి రెండు దేశాల ప్రజల మధ్య సంప్రదింపులు మరింత పెరగాలి అని ఆయన పిలుపునిచ్చారు. "మన పిల్లలకు మనము పోరాడి తెచ్చుకున్న స్వేచ్ఛను మాత్రమే కాక మనము కలిసి నిర్మించిన భవిష్యత్తును కూడా వారసత్వంగా అందిద్దాము." - అని పేర్కొంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. ప్రధాన మంత్రి ప్రసంగం యొక్క పూర్తి టెక్స్ట్‌ను ఇక్కడ చూడవచ్చు.

**విండ్‌హోక్**

**జూలై 09, 2025**